
# కర్మయోగిలానే...

- గంధం యాజ్ఞవల్క్యశర్మ



రేపు సాయంత్రం సరిగ్గా ఆరు గంటలకు, శ్రీనగర్‌కాలని రామాలయం ఎదుటి కిల్లీబంకు దగ్గర నిలబడు... అక్కడికొస్తాడో వ్యక్తి... కొంచెం కుంటుతూ నడుస్తాడు... పంచకట్టు ... జులపాలు ... అతని పక్కగా వెళ్ళి... నేను 'నరహరి' మనిషి' అను. అతనే, నిన్ను – 'జోసఫ్' దగ్గరకు తీసికొని వెళతాడు.' అని చెప్పాడు – నరహరి జయంత్‌తో.

ఆరు గంటలవుతుండగా నరహరి చెప్పిన కిల్లీబంకు దగ్గరకు వచ్చి కుంటుతూ నడిచే పంచకట్టు మనిషి కోసం, చూస్తూ వుండిపోయాడు జయంత్. ఆ వీధిలో జన సంచారం గాని వాహనాల అలజడి గాని అంతగా లేదు.

ఎటునుంచి వచ్చాడో, పంచకట్టు కుంటే మనిషి రోడ్డుకు అటు ప్రక్కగా నడుస్తూ కన్పించాడు. జయంత్... వెంటనే అతని దగ్గరిగా వెళ్ళి, నేను నరహరి' మనిషిని – అన్నాడు చిన్నగా. ఆ వ్యక్తి జయంత్‌కేసి తిరగకుండానే – " నా వెంట రా' అంటూ ముందుకు నడిచాడు.

పదడుగులు వేశారో లేదో – ఒ అంబాసిడర్ కారు వచ్చి వాళ్ళ ప్రక్కన ఆగింది. టక్కున తాను ముందు సీట్లో కూర్చొంటూ వెనక సీట్లో కూర్చో' అన్నాడు పంచకట్టు. జయంత్ వెనక సీట్లో ఎక్కీ ఎక్కగానే మరుక్షణం కారు స్టార్టయి వేగం అందుకొంది. అప్పటికే వెనక సీట్లో వున్న మరో వ్యక్తి – జయంత్ – కళ్ళకు గంతలు కట్టాడు.

'మరేం లేదు... ఇది మా పద్ధతి' అన్నాడు ముందు సీట్లో నుంచి పంచకట్టు.

ఆ కారు, ఒ అరగంట ఎన్నో మలుపులు తిరిగి తిరిగి, ఓ చోట ఆగింది. జయంత్‌ను ఓ 'డెన్' లాంటి దానిలోకి నడిపించుకు వెళ్ళి గంతలు విప్పారు. అక్కడ కాంతి చాల 'డిమ్'గా వుంది. ఎదుటి వ్యక్తి ఆకారం అస్పష్టంగా...

" ఇక మనం బిజినెస్ మాట్లాడుకుందాం" అన్నదా ఆకారం.

'కానివ్వండి–' అన్నాడు జయంత్.

'స్పాటు పెట్టి లేపెయ్యాల్సింది ఒక్కర్ని అయితే లక్ష మా రేటు. అదే ఇద్దరినైతే 'లక్షన్నర'. ఇలా లేపెయ్యాల్సిన సంఖ్య పెరిగే కొద్దీ కొంత కొంత రాయితీ వుంటుంది. అయితే అన్నీ ఒకే చోట, ఒకే ఆపరేషన్ అయితేనే ఈ రేట్లు. స్థలాలు మారితే ఆపరేషన్, ఆపరేషన్‌కు వేరే వేరే రేట్లుంటాయి. ప్రతి ఆపరేషన్ ముందు 'ఫిఫ్టీ' పర్సెంటు అడ్వాన్సు ఇవ్వవలసి వుంటుంది" ఖచ్చితంగా చెప్పాడా వ్యక్తి.

బహుశా ఇతడే కామాల్సు నరహరి చెప్పిన 'జోసఫ్' అనుకొన్నాడు జయంత్.

లేపెయ్యాల్సింది ఒక్కణ్ణే. అడ్వాన్సు ఎప్పుడివ్వాలి.. ఎక్కడ... ఎలా... ప్రశ్నించాడు జయంత్ – తానూ బిజినెస్సే మాట్లాడుతున్నాననే ధోరణిలో.

'ఇందిరా పార్కు తెలుసుగా. రేపు రాత్రి తొమ్మిది గంటలకు ఆ పార్కులో చిన్న పిల్లల జారుడు బండ వుండే ఆ మూలకు. లేపెయ్యవలసిన వ్యక్తి ఫొటో, అడ్రసుతోపాటు, అడ్వాన్సు అరలక్ష. ఒక లెదర్ బ్యాగ్‌లో పెట్టుకొని నీవక్కడికిరా..., అది పార్కు మూసివేసే టైము. అక్కడెవ్వరూ వుండరు. లైట్లు కూడ ఆర్పేసి వుంటయ్. నేనక్కడ క్రీనీడన వుంటాను. నిన్ను చూస్తూనే – యస్ నేనే' అంటాను. ఆ బ్యాగ్ నాకందించి పార్కు వెనక వైపు గేటు ... అది చాల ఎత్తు తక్కువదే... దాన్ని దూకి వెళ్ళిపో!

" అలాగే... జోసఫ్!" అన్నాడు జయంత్.

జోసఫా!... సరే అలాగే అనుకో. నాకు చాల పేర్లున్నాయి... నా అసలు పేరును కాని... నా ఉనికిని గాని నన్ను గురించిన మరే యితర వివరాలను గాని తెలుసుకోవాలని ప్రయత్నించకు. ప్రయోజనం లేకపోగా నీకే ప్రమాదం! ... ఇకపోతే ఈ ఆపరేషన్ మూడు రోజులలోగా జరిగిపోతుంది. నీవు నాకు అడ్వాన్సు అందించిన మరుక్షణం ఈవూరి నుండి ఎక్కడికైనా వెళ్ళి– ఈ వూరిలో లేనట్లు ' ఎలిబీ' సృష్టించుకో... ఎందుకైనా మంచిదని చెబుతున్నాను. మళ్ళీ మూడవ నాటి రాత్రి మూడు గంటలకు అదే పార్కుకు – అదే చోటకు వస్తే నీకు – 'రిజల్టు' చెప్పి 'బాలెన్సు' పట్టుకెళతాను. ఆ తరువాత, ఆపరేషన్ సంగతి మరచిపో ... పొరపాటునైనా ఎక్కడైనా నోరు విప్పావో... మరుక్షణం నీకో స్పాటు.." చెప్పాడు జోసఫ్!

ఈ తీవ్రమైన హెచ్చరికకు జయంత్‌కు చిరాకు వేసింది. తమాయించుకొని – ఓ.కె. అంటూ వెనుతిరగబోయేడు.

"జయంత్! ఒక్క మాట. ఆ మర్డరు కాబోయే వ్యక్తికి నీకు వున్న సంబంధం... ద్వేష కారణాలు...

---

నాల్గవ నాడు ఎలాగో అవకాశాన్ని అతి కష్టం మీద కల్పించుకొని జయంత్ గదికి రాగల్గిన సుమిత్ర – "జయంత్, ఏం చేస్తావో, ఎలా చేస్తావో నన్ను ఆ చెర నుండి విడిపించుకుని తీసికొనిపో! నేనీ క్షోభను తట్టుకోలేను –" అని దీనంగా వేడుకొంది.

---

ఏమిటో తెలుసుకోవచ్చా?" ప్రశ్నించాడు జోసఫ్.

జయంత్ క్షణం మౌనంగా వుండి – నీ అసలు పేరు, నీ ఉనికి తెలుసుకోవటం నాకెలా అనవసరమో – మా ఇద్దరి మధ్య సంబంధం ద్వేషకారణాలు నీకూ అనవసరం కదూ–" అన్నాడు.

"అలా కాదు... కేవలం డబ్బు నాశించి చంపటం నా వృత్తి అయినా ఎవరి తరఫున చంపుతున్నానో, వాళ్ళ ద్వేష కారణాలు నాకు తెలిస్తే వాళ్ళ వాళ్ళ కసిని, ద్వేషాన్ని నాలో నింపుకొని నిర్దాక్షిణ్యంగా, దారుణంగా చంపగలను. లేకుంటే ఒక "కర్మయోగి"లా చంపాల్సి వస్తుంది.

అహింసాయుతమైన ఆ చావు... నీ కసిని ద్వేషాన్ని తృప్తిపరచదు. ఇక నీ ఇష్టం!

'నా ద్వేషకారణాలు మీకనవసరం... కర్మయోగిలానే చంపు చాలు" అన్నాడు జయంత్!

ఓ.కె. ఇక నీవు వెళ్ళవచ్చు.

- - -

అర గంట ప్రయాణించేక, ఒక చోట తనను దించేసి కారు వెంటనే మహావేగంగా వెళ్ళిపోయింది. గంతలు తొలగించేసుకొని తేరిపార చూచాడు జయంత్. తానుంది ఇందిరా పార్కుకు వందగజాల దూరంలో... అంటే రేపు జోసఫ్‌ను కలుసుకోవలసిన పార్కు! తిన్నగా పార్కులోకి వెళ్ళాడు జయంత్. చిల్డ్రన్ ఎన్‌క్లేవు ఓ మూలగా వుంది. అప్పటికే అక్కడ పిల్లలు లేరు - ఎవరో ఒకరిద్దరు పిల్లలు ... పేరెంట్స్ తప్ప. వాళ్ళూ వెళ్ళిపోతున్నారు. అక్కడే ఒక పొద ప్రక్కన పచ్చికపై కూర్చొన్నాడు.

అతని ఆలోచనలు వెనక్కు మళ్ళాయి.

తాను ఆఫీసు తరఫున మార్కెటింగు ట్రెనింగ్ కోసం నెల రోజులు "ముంబై" వెళ్ళి తిరిగి వచ్చిన రోజే సుమిత్రకు వినోద్‌కు ఆ ముందు రోజే పెండ్లి జరిగిపోయిందనే అశని పాతం లాంటి వార్త తెలిసింది. ఆ వార్త వింటూనే పిచ్చె ఎత్తినట్లె తన గది నుండి బయటికే రాలేకపోయాడు. మూడు రోజులు.

నాల్గవ నాడు ఎలాగో అవకాశాన్ని అతి కష్టం మీద కల్పించుకొని జయంత్ గదికి రాగల్గిన సుమిత్ర - "జయంత్, ఏం చేస్తావో, ఎలా చేస్తావో నన్ను ఆ చెర నుండి విడిపించుకుని తీసికొనిపో! నేనీ క్షోభను తట్టుకోలేను -" అని దీనంగా వేడుకొంది.

అసలిలా ఎలా జరిగింది ప్రశ్నించాడు జయంత్.

'నాన్నగారికి, ఎలా తెలిసిందో ఏమో... మన ప్రేమ వ్యవహారం తెలిసిపోయింది. నన్ను నిలదీశారు.

"అవును జయంత్ అంటే నాకిష్టం - చాలా మంచివాడు... అతన్ని పెండ్లి చేసికొంటాను-' అన్నాను.

ఆ జయంత్ ఎవరో ... ఏమిటో తెలుసుకొన్నాను నేను. వాడు నెలకో ముష్టి పది వేలు తెచ్చుకొనే జీతగాడు. వాడికి, మనకు, నక్కకు నాగలోకానికి వున్నంత తేడా... వాడి వెనక చిల్లి గవ్వంత ఆస్తి పాస్తులు లేవు. అలాంటి వాళ్ళది ప్రేమా కాదు... దోమా కాదు... నీలాంటి బంగారు బాతుల కోసమే వేట. వాణ్ణి మరచిపో... నీ పెండ్లి అమెరికా నుండి రాగానే మీ బావ వినోద్‌తో జరుగుతుంది - ' అనేసి నాకు మారుమాట్లాడటానికి అవకాశం ఇవ్వకుండా బయటకు వెళ్ళిపోయారు.

ఆయన మనస్తత్వం నాకు తెలుసు. ఆయన మనసనంతా ఆక్రమించుకుని వుండేది డబ్బు. ఆయనకు తెలిసిన భాష డబ్బు భాష మాత్రమే. బంధాలు, అనుబంధాలు, అనురాగాలు, ఆప్యాయతలు ఆయనకు పట్టవు.

అమ్మ దగ్గరకెళ్ళి మొత్తుకొన్నాను.

మీ నాన్న గారి పట్టుదలలు నీకు తెలుసు. నేనేం చేయలేను. అయినా తెలుసు కదమ్మా నీకు...

## హేల

కార్లు అగ్గిపెట్టెల్లా
అమ్ముడుపోతున్నాయి
ఐశ్వర్యవంతులకు మన దేశంలో
తక్కువేమి లేనట్లున్నది.
మాకు లేకపోతే లేకపోవచ్చు
మాకు తిండి గింజలు లేకపోవచ్చు
గాని ఉన్న వాళ్ళను చూసి
సంతోషించే నైజం మాది
ఎంత శ్రమించినా ఆడంబరం
అంచుకు చేరలేకపోతున్నాం
అవలాలగస్థాయిని అందుకునే
వాళ్ళను చూసి ఈ తారతమ్యం
సృష్టిలో ఉన్నట్లున్నదని
సరిపెట్టుకుంటున్నాం.

**- జి. శ్రీశైలం**

ఎందుకొచ్చిన ఘర్షణ. మనం నెగ్గలేం. నాకు తెలిసింది... నేను నేర్చుకొన్నది రాజీపడి, పడి వుండటమే...' అమ్మ నిస్సహాయంగా తలదించుకుంది.

వినోద్ ఎవరు - ప్రశ్నించాడు జయంత్.

'మా మేనత్త గారబ్బాయి. వాళ్ళది కోట్లకు పడగెత్తిన కుటుంబం.' ఆ రాత్రి నీవిచ్చిన 'ముంబై' నంబరుకు టెలిఫోన్ చేయటానికి ప్రయత్నించాను. నా టెలిఫోనును టాప్ చేశారు లావుంది నాన్న. దానిని మూగబోయేట్టు చేసి, నా గదికొచ్చి - పిచ్చి పిచ్చి వేషాలకు వేయకు - ' అని హెచ్చరించి వెళ్ళారు. ఆ క్షణం నుండి, నా స్థితి "హౌస్ అరెస్టు" అయిపోయింది.

వారం తిరక్క ముందే అమెరికాలో ఎం.బి.ఎ. చేస్తోన్న వినోద్ వచ్చాడు. మరో వారం తిరక్కముందే నా ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా అతనితో నా పెండ్లి జరిగిపోయింది.

"ఏం చేయను... నిశ్చేష్టనై ఒక ప్రాణం లేని బొమ్మలా వుండిపోయాను.." అంతా చెప్పి సుమిత్ర వెక్కి వెక్కి ఏడుస్తూ వుండిపోయింది.

జరిగిందంతా అర్థమైంది జయంత్‌కు. సుమిత్రను ఓదార్చటానికి ప్రయత్నిస్తూ - 'అధైర్యపడకు ఏం చేయాలో ఆలోచిద్దాం' అన్నాడు.

కొంచెంగా తేరుకున్న సుమిత్ర - 'ఈ రెండు రోజులుగా నాకు ఇబ్బంది రోజులని మభ్యపెట్టి వినోద్ నుండి దూరంగా వుండగల్గాను. రేపటి తర్వాత అతణ్ణి దూరంగా వుంచగల్గటం ఎలా... బలవంతం చేస్తాడు. ఆ పరిస్థితులలో మరణమే నాకు శరణ్యం... అలా కాకుండా వుండాలంటే ఈ రెండు రోజుల లోపలే నన్ను ఎలాగైనా ఎక్కడికైనా దూరంగా తీసికొని వెళ్ళు... ఎవరికంట పడకుండ హాయిగా జీవిద్దాం-' అంది.

సుమిత్ర ఎంతో ఆవేదనలోను - ఆవేశంలోను వుంది. ఆమె చెప్పిన దానికి అవుననకుంటే తట్టుకొనే స్థితిలో లేదు.

సాధ్యాసాధ్యాల సంగతి ఆలోచించకుండా - "అలాగే" అనేశాడు జయంత్. ఆ ధైర్యంతోనే సుమిత్ర ఎంతో ఆశతో వెళ్ళింది తన గది నుండి. ఆమె వెళ్ళాక సుమిత్రతో దూరంగా వెళ్ళి తాముగా జీవించటం ఎంత వరకు సాధ్యమో ఆలోచించాడు... అసాధ్యమనిపించింది. ప్రత్యామ్నాయంగా ఏమి చేయాలో కూడ తోచలేదు...!

అదిగో ఆ క్షణాన తన మిత్రుడు 'నరహరి' జ్ఞాపకానికొచ్చేడు జయంత్‌కు. వెంటనే అతణ్ణి కలుసుకొని తన సమస్య చెప్పుకొని సలహా అడిగాడు.

నరహరి పేరుకో రియల్ ఎస్టేటు వ్యాపారి. ఆ వ్యాపారమే కాదు చాల కార్యకలాపాలలో అతనుంటాడు. రకరకాల కాంట్రాక్టులు చేస్తాడు. రాజకీయ నాయకుల సభలకు లారీలలో ప్రేక్షకులను సమకూర్చడం నుండి వారి ఎన్నికల


## 'పత్రిక' చందా వివరాలు

కొందరు 'పత్రికా'భిమానులు చందా వివరాలు కావాలని ఉత్తరాలు రాస్తున్నారు. అలాంటి వారి కోసం-

*పత్రిక విడిప్రతి : 5/-*
*ప్రత్యేక సంచిక (ఉగాది, దీపావళి): 10/-*
*సాలుసరి చందా : 60/-*

మీ ఏడాది చందాను మోనికా పబ్లికేషన్స్ పేరిట ఎం.ఓ. లేదా హైదరాబాద్‌లో చెల్లించే విధంగా డి.డి. ద్వారా పంపండి! ప్రత్యేక సంచికలకు, పోస్టల్ ఛార్జీలకు కాగల అదనపు వ్యయాన్ని చందా మొత్తంలో చేర్చడాన్ని పాఠకులు గుర్తించగలరు. దీనిని ప్రత్యేక రాయితీగా పరిగణించి, చందా మొత్తాన్ని వెంటనే ఈ క్రింది అడ్రసుకు పంపగలరు.

మోనికా పబ్లికేషన్స్
79బి, జర్నలిస్ట్స్ కాలనీ, జూబ్లీహిల్స్,
హైదరాబాద్-33.

రిగ్గింగులకు రౌడీలను ఏర్పాటు చేయటం, బాంబులను రవాణా చేయటం లాంటి కాంట్రాక్టులను చేస్తూ వుంటాడు.

వాళ్ళ వాళ్ళ వృత్తులు, ప్రవృత్తులు వేరయినా, జయంత్, నరహరి చిన్న నాటి స్నేహితులవ్వటంతో వారి మధ్య మంచి స్నేహం నెలకొని వుంది. జయంత్ అంటే నరహరికి ఎందుకో మహా ఇష్టం. జయంత్ సుమిత్రల ప్రేమ వ్యవహారం నరహరికి తెలుసు. సుమిత్ర తండ్రి మనసెంత కఠినమో కూడ అతనికి తెలుసు.

జయంత్ సమస్యను దీర్ఘంగా ఆలోచించి – నీవు సుమిత్రతో పారిపోయినా, ఎంతో దూరం పోలేరు. ఆ ప్రయత్నం వద్దు. దీనికొకటే పరిష్కారం... వినోద్‌ను లేపెయ్యటమే – ' అన్నాడు.

జయంత్ 'అమ్మో! మనిషిని చంపటమా' అన్నాడు భయంగా 'లేకుంటే సుమిత్ర నీకు దక్కదు'.

"నేను హత్య చేయలేను –" అన్నాడు జయంత్.

'నీవెందుకు చేస్తావు... జోసఫ్' అనే అతను చేస్తాడు. నీవు చేయవలసినదంతా అతణ్ణి కలిసి డబ్బివ్వటమే.

జయంత్ మొహంపై భయం నీడ అలాగే వుంది. 'నీవు భయపడవలసిందేమీ లేదు. నీ ప్రమేయం లేకుండానే అంతా జరిగిపోతుంది. జోసఫ్ కొన్ని వందల హత్యలు చేశాడు. అతను దొరకలేదు. చేయించిన వారి ఆనవాళ్ళూ దొరకనివ్వలేదు.

వినోద్ పోయాక సుమిత్ర తండ్రి ఇక గతి లేక తల వంచుకొని నిన్ను అల్లుణ్ణి చేసుకుంటాడు. నీవు సుమిత్ర హాయిగా వుండవచ్చు, నరహరి తనదీ హామీ అన్నట్లు మాట్లాడాడు.

జయంత్‌లో భయం చిన్నగా సర్దుమణిగింది. అతనికి సుమిత్ర కావాలి!

జోసఫ్‌ను ఎలా కలవాల్సిందీ చెప్పి – 'అతను నీ దగ్గర లేనంత ఫీజు అడగవచ్చు. ఫరవాలేదు. ఒప్పుకో. నేనిస్తాను. మీరిద్దరు ఒకటయ్యాక సుమిత్ర నా బాకీ తీరుస్తుందిలే–' అన్నాడు నరహరి!

– – –

మూడు రోజుల తర్వాత రాత్రి తొమ్మిది గంటలకు ఇందిరా పార్కు చిల్డ్రన్ ఎన్‌క్లేవ్ దగ్గర వున్న జయంత్‌ను కలిశాడు జోసఫ్!

"పని పూర్తయింది. లేపేశాను – " అన్నాడు జోసఫ్. జయంత్ బాలన్సు ఏభయి వేలున్న బ్యాగ్ జోసఫ్‌కిచ్చాడు. "నీ దగ్గర నుండి మరో ఏభయి వేలు కూడ వసూలు చేయాలి కాని – మన అగ్రిమెంటు ప్రకారం లేపెయ్యవలసింది ఒక్కర్నే కాబట్టి రెండో ఏభయి వేలు అడగటం లేదు" అన్నాడు జోసఫ్ క్యాష్ బ్యాగు అందుకొంటూ.

రెండో ఏభయి వేలా... ఎందుకు – ప్రశ్నించాడు జయంత్. ఇద్దర్నీ లేపేస్తే మా రేటు లక్షన్నర కదా... ఇక్కడ ఇద్దర్ని లేపెయ్యవలసి వచ్చింది.

" ఇద్దర్నా?" అయోమయంగా ప్రశ్నించాడు జయంత్. 'అవును... ఈ ఆపరేషన్‌లో కొంచెం కాంప్లికేషన్ ఎదురయింది. ఆ వినోద్ ప్రక్కన ఎప్పుడూ నలుగురైదుగురు ఫ్రెండ్స్ వుండిపోవటంతో – ' ఏ స్పాటులోను ఒక్కడుగా దొరకలేదు. చివరకు వాడి బెడ్ రూములోనే అర్ధరాత్రి స్పాటు పెట్టాల్సి వచ్చింది. రాత్రి పన్నెండు గంటలకు నేనక్కడకు చేరేపాటికి వాడు మరో వ్యక్తితో ఘర్షణ పడుతున్నాడు.

తెరచి వున్న కిటికీ గుండా సైలెన్సరున్న పిస్టల్‌తో వాణ్ణి షూట్ చేశాను. కుప్పకూలిపోయాడు. నేను తప్పుకొనే లోగానే – ఆ రెండవ వ్యక్తి నన్ను చూడటం తటస్థించింది. నన్ను పోల్చుకుందేమోననిపించింది. వదిలేస్తే ప్రమాదం కదా! అందుకే రెండవసారి పిస్టలు పేల్చి ఆ వ్యక్తిని హత్య చేయవలసి వచ్చింది.

ఆ రెండవ వ్యక్తి ఎవరు?

ఈనాటి పేపరు చూడలేదా... వాడి భార్య సుమిత్రట, చెప్పాడు జోసఫ్

" ఆఁ" జయంత్ కుప్పకూలిపోయాడు.